# జిల్లాను మొదటిస్థానంలో ఉంచాలి

## ఏడాది పాలనకు మీ సహకారం మరువలేనిది..: కలెక్టర్ సంతోష్



కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను సన్మానిస్తున్న అధికారులు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,జూన్ 16 ( ఆంధ్రప్రభ ):** ఏడాది పాలనలో ప్రభుత్వ పథకాలను అమలు పగడ్బందీగా అమలు చేయడంలో జిల్లా అధికార సిబ్బంది ఇచ్చిన సహకారం గొప్పదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనియాడారు. సోమవారం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు సమిష్టిగా కలిసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాను అభివృద్ధి పథంలోకి వేగంగా తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పథకాలు ఎన్నో ఉన్నప్పటికీ, కొన్నిసార్లు అవి అర్హులకు చేరడంలో జాప్యం లేదా అవకతవకలు జరుగుతుంటాయి, ఈ సమస్యలను అధిగమించి, పథకాల లబ్ధి నిజమైన అర్హులను గుర్తించి అర్హులకే చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని నెరవేర్చడానికి అత్యంత కీలకంగా జిల్లాస్థాయి అధికారులు వ్యవహరించా లన్నారు, పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, అధికారులు తమ విధులకు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని, కేవలం కార్యాలయాల్లో కూర్చుని కాకుండా, క్షేత్ర స్థాయిలో పర్యటించి పథకాల అమలును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని కలెక్టర్ అన్నారు. కేవలం సంక్షేమ పథకాల అమలుతో ఆగకుండా,విద్య, ఆరోగ్యం,మౌలిక సదుపాయాలు, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ శాఖల పరిధిలో సమన్వయంతో పనిచేయడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపినారు. కేవలం ఉద్యోగం అనే కాకుండా, ప్రజలకు సేవ చేసే అవకాశం అనే దృక్పథంతో పనిచేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ప్రోత్సహించారు. ఒక సంవత్సరం కాలం జిల్లా అభివృద్ధికి తనతో కలిసి పనిచేసే అధికారులు అందర్నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రామ్ మోహన్ రావు, రమేష్ కువమార్, సీతారాం నాయక్, స్వరాజ్యలక్ష్మి, రాజేశ్వరి, నాగేందర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**వెల్దండ జూన్ 16 ( ఆంధ్రప్రభ )** మండల సమీపంలోని బైరాపురం గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంతోపాటుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో వైద్య సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు అలాగే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటుగా గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని వారు అన్నారు ఇల్లు రానివారు దిగులు చెందవలసిన అవసరం లేదుఅని అన్నారు త్వరలోనే రెండో విడత కింద ప్రతి అర్హులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కంట్రోల్ బోర్డు పొల్యూషన్ మెంబర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం. మోతిలాల్ నాయక్,మాజీ సర్పంచి భూపతిరెడ్డి, ఎండి రషీద్, పర్వత రెడ్డి, తిరుపతి రెడ్డి, హరికిషన్ నాయక్ డాక్టర్ సింధు,ఏఎన్ఎం జానకి,పద్మావతి,సూపర్వైజర్ మురళి,ఎంఎల్ హెచ్పి పవన్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఎన్టీఆర్ అవార్డు



**వంగూర్ జూన్ 16 ( ఆంధ్రప్రభ):** వంగూరు మండలంలో మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బ్రహ్మచారి సోమవారం రెయిన్బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ భారత్ పరిషత్ సంస్థలు హైదరాబాద్ కూకట్పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ అవార్డు అందుకున్నారు. ఆయన సత్య హరిచంద్ర నాటకంలో చంద్రమతి పాత్రలో ఏకపాత్రాభినయామ్ అందరినీ ఆకట్టుకుంది. ఆయన చేసిన చంద్రమతి పాత్రకు ఎన్టీఆర్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న వంగూరు మండల ఎంపీడీవో బ్రహ్మచారికి వివిధ పార్టీల నాయకులు అధికారులు ఉద్యోగస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయపనుల్లో రైతన్న

**పెద్దకొత్తపల్లి జూన్ 16 (ఆంధ్రప్రభ) :** మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం విత్తనాలు వేయుటకు సరిపడినంత పదును కావడంతో వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ బిజీగా నిమగ్నమయ్యారు. ఖరీఫ్ లో రైతులు పత్తి మొక్కజొన్న పంటలు సాగు చేసేందుకు విత్తనాలు విత్తే పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు వ్యవసాయ పనుల పట్ల బిజీ బిజీగా అయ్యారు. ఈ సంవత్సరం లో 5000 ఎకరాలలో వానాకాలంలో మొక్కజొన్న పంటను సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారని మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513779 | బుజాల వి కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## మారుమోగిన గోవిందనామస్మరణ

**చారకొండ జూన్ 16 ( ఆంధ్రప్రభ ):** చారకొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం గోవింద నామస్మరణం మారుమోగింది. వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం కన్నులారా చూసేందుకు భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణంతో చారకొండ మారుమోగింది. సోమవారం శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీవారి కల్యాణోత్సవం లో విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్, పొల్యూషన్ కంట్రోల్ మెంబర్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బాలాసింగ్, మాజీ జెడ్పిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ కళ్యాణోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంకింది బలరాం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, జెసిబి వెంకటయ్య, గ్రామ ప్రజలు, భక్తులు దేవస్థాన ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

# భూ సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల వెల్లువ



పెద్దకొత్తపల్లి : వెన్నచర్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



కల్వకుర్తిలో...

**పెద్దకొత్తపల్లి జూన్ 16 (ఆంధ్రప్రభ) :** రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మండల పరిధిలోని వెన్నచర్ల పోచాపూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వెన్న చర్ల గ్రామంలో 75 మంది రైతుల నుండి భూముల సమస్యల దరఖాస్తు రావడం జరిగిందని పోచాపూరు గ్రామంలో 20 మంది రైతుల నుండి 20 దరఖాస్తులు రావడం జరిగిందని తాసిల్దార్ ఎం శ్రీనివాసులు తెలిపారు. సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ను సమస్యలు పరిష్కారం కోసం గ్రామానికి తీసుకురావడం జరిగిందని అయినా కొంత మేరకు సమస్యలు మిగిలి ఉన్నాయని సమస్యలు అధికారుల సమక్షంలో పరిష్కారం అవుతాయని రైతులకు భరోసా కల్పించారు. సందర్భంగా తాసిల్దార్ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు భూ సమస్యల పట్ల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికినిబంధనల మేరకు మీకు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధా బాలస్వామి మాజీ ఎంపీటీసీ రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ లు భాస్కర్ రెడ్డి మల్లేష్ యాదవ్ రెవెన్యూ అధికారులు గ్రామ నాయకులు భీమ్ రెడ్డి బాలింగాచారి బయ్యా రాముడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి: జూన్ 16 ( ఆంధ్రప్రభ )** రెవెన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఎంతో దోహదపడతాయని తహసిల్దార్ ఇబ్రహీం అన్నారు. సోమవారం మండలంలోని గుండూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతులు తహసిల్దార్ ఇబ్రహీంకు దరఖాస్తులు అందజేశారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ తెలిపారు. సదస్సులో 49 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్. ఐ రవూఫ్, రోహిత్ రెడ్డి, శేఖర్, విష్ణు, సర్వేయర్ హరీష్ రెడ్డి జహంగీర్ పాల్గొన్నారు.